

సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
మంగళవారం 25 మార్చి 2025 : పేజీలు 8

# ఉగాది వేడుకలకు హాజరు కానున్న జిల్లా ఎస్పీ



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్: ఈనెల 30వ తేదీన ఉగాది పర్వదినం నాడు రాయలసీమ కళా పీఠం ఆధ్వర్యంలో జరగబోయే ఉగాది వేడుకలకు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై కవులకు, కళాకారులకు, సమాజ సేవకులకు, ఉగాది పురస్కారాలు అందజేయమన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ కళా పీఠం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సెక్రటరీ గీతాంజలి రమణ, కార్యవర్గ సభ్యులు చాలా సుధాకర్, అబ్బి గారి గోపాల్ లు ఎస్పీని కలిసి కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. అలాగే సుగువాసీ బాలసుబ్రమణ్యం కూడా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.




# మేమింతే... మీ కర్మ మీదే..!

2లో

- కార్యకర్తల మనోభావాలతో పనే లేదు,,,
- వైసిపి అయినా మాకు జై కొడితే చాలు,,,
- అధినేత చెప్తే మేము వినాలా,, మా రాజకీయం మాదే,,,
- పార్టీనీ బ్రష్టు పట్టించడానికే అంటున్న కార్యకర్తలు,,,

వైసిపి వారికి వ్యక్తి గతంగా టిడిపి నాయకులు ఎలాంటి పనులు చెయ్యకూడదు అని సాక్షాత్తు ముఖ్యమంత్రి బహిరంగ గా ప్రకటించినా ,కొందరు నాయకులు మాత్రం ఆయన చెప్తే మేము వినాలా,వైసిపి ఉన్నప్పుడు టిడిపి కార్యకర్తల పై దాడులు చేసి ఉండ వచ్చు.అయితే మాకేంటి మాకు వారి వల్ల ఎటువంటి ఇబ్బందీ జరగలేదు అని చెప్తూ బహిరంగంగానే వైసిపి నాయకులకు మద్దతుగా వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.మరి పార్టీ అధినేత గా, ముఖ్యమంత్రి చంద్ర బాబు మాటలనే బేఖాతర్ చేస్తున్నారు అంటే వారికి పార్టీ కార్యకర్తలు అంటే ఎంత ప్రేమ,గౌరవాలు ఉన్నాయో స్పష్టంగా అర్థం అవుతున్నాయి అంటున్నారు తెలుగు తమ్ముళ్లు,,




# ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల మిగతా 2లో



# మార్కెట్ చైర్మన్ పదవి జనసేనా కా? టిడిపి కా!

## అంతర్ మథనంలో టిడిపి నాయకులు

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కీలక దశకు చేరడంతో జనసేనా కా, లేక, టిడిపి కా అన్న అంతర్ మథనంలో ఇరు పార్టీల వారు ఎవరికి వారుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న సందర్భంగా ఎట్టకేలకు జనసేనకు అధిష్టానం కేటాయించడంతో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నేతలు అంతర్ మథనంలో పడ్డారు. ముఖ్యంగా ఉమ్మడి పార్టీ కి చెందిన ఇరు పార్టీల వారు ముమ్మరంగా ప్రయత్నాలు చేయడంతో అధిష్టానానికి తలనొప్పిగా మారిన సందర్భం లో సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సంబంధిత నియోజకవర్గం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన పార్టీకి చెందిన ముఖ్యులు పాల్గొని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పై సుదీర్ఘ అభిప్రాయ సేకరణలో పడ్డారు. ముఖ్యంగా రెండు పార్టీలకు అనుసంధానంగా ఉన్న ముక్కా రూపానంద రెడ్డి ఎవరికీ కేటాయించాలో అన్న ఆలోచనలో తల మునకలైనట్లు తెలిసింది. ముఖ్యంగా రైల్వే కోడూరులో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థిని గెలిపించుకోవడంలో రూపానంద రెడ్డి క్రియాశీలక బాధ్యతలు చేపట్టి అభ్యర్థిని విజయవంతంగా గెలిపించుకుని అటు పిమ్మట కుడా చైర్మన్ కావడంతో మరింత బాధ్యతలు ముక్కా రూపానంద రెడ్డి పై పడటంతో బాధ్యతలతో చైర్మన్ పదవిని ఎవరికి ఇవ్వాలో ఆయన ఒకింత ఆలోచనలో పడి ఎట్టకేలకు సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల కార్యకర్తల నాయకుల అభిప్రాయాలను సేకరించి అదేవిధంగా అధిష్టానానికి పంపుతున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ఆది నుండి తెలుగుదేశం పార్టీకి అంటిపెట్టుకున్న కార్యకర్తలను జనసేనకు కేటాయించడంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి చెందిన వీరాభిమానులు ముఖ్యంగా మార్కెట్ పదవిని ఆశించిన క్షత్రియ నాయకులలో తీవ్ర నిరాశ ఎదురైందని వారు అర్థం కాని స్థితిలో క్షత్రియులు మిగతా 2లో

## అంతర్ మథనంలో టిడిపి నాయకులు

**(మొదటి పేజీ తరువాయి)**తల పట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఎంతోకాలంగా ఎదురు చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడంతో కొంతమంది ఆశించి బంగపడ్డ నాయకులలో అంతర్ మథనంలో మొదలయ్యి ఎటు వెళ్లాలో తెలియక ఆలోచనలో పడ్డారు. దీనిపై సంబంధిత అధిష్టానం పక్కాగా సర్వే చేసి మార్కెట్ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటే తెలుగుదేశం పార్టీ మనుగడ సాగించవచ్చు.

## ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాల యం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

## కేశాపురంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

– హాజరైన పెనుగొండ దర్గా పీఠాధిపతి తాజ్ బాబా,ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరిం చుకుని చిన్న మండ్యం మండలం,కేశాపురంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెనుగొండ దర్గా పీఠాధిపతి తాజ్ బాబా,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని,40 రోజులపాటు కఠోర ఉపవాసాలు ఉండి ముస్లిం సోదరులు అల్లాపై భక్తిని చాటుకుంటార న్నారు. ప్రతిరోజు ఉపవాస దీక్ష అనంతరం ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొంటే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. హిందూ, ముస్లింలు ఐక్యతతో ఇఫ్తార్ విందులలో పాల్గొనడం మతసామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాట్లు ఎంతో అద్భుతంగా ఉన్నాయని నిర్వాహకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ లతీఫ్ మరియు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఓ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన

హరిజనవాడ ని సందర్శించిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ



**పుల్లంపేట,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జాగువారిపల్లి గ్రామపంచాయతీలోని జడ్ హెచ్ డి సి కాలనీని, పుల్లంపేట గ్రామపంచాయతీ లోని పుల్లంపేట హరిజనవాడను సందర్శించడం జరిగినది. ఎస్సీ కార్పొరేషన్ కింద 2023- 24లో మంజూరైన ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి కావలసిన వసతులు అనగా స్థలం ఇతర సౌకర్యాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆనంద్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## మేమింతే...మీ కర్మ మీదే!

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** పార్టీకిగాని నాయకులకు గాని కార్యకర్తలే బలం. ఏపార్టీ అయినా గ్రామస్థాయి నుండి బలోపేతం అవ్వాలంటే కార్యకర్త కష్టంమే ప్రదానం.పార్టీ లను నాయకులు తమ స్వార్థం కోసం మోసం చేసిన సందర్భాలు ఉన్నాయి కానీ, పార్టీనీ కార్యకర్తలు మోసం చేసిన సందర్భాలు లేవు.అందుకే టిడిపి పార్టీ లో కార్యకర్తలు కూడా నాయకులుగా ఎదిగారు.అయితే ప్రస్తుతం కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు రాజంపేట నియోజకవర్గంలో కార్యకర్తలకు తీవ్రఆవేదన కలిగిస్తుంది. ఎందుకంటే గత వైసిపి ప్రభుత్వంలో తమను తీవ్రంగా ఇబ్బంది పెట్టి ,కేసులు పెట్టి, దాడులుచేసి ఆర్థికంగా,మానసికంగా టీడీపి కుటుంబాలను వేధించిన నాయకులకు నేడు టిడిపి నాయకులు సొంత ఖర్చులతో వచ్చి అభయహస్తం ఇవ్వడంతో అసలు ఆ నాయకులు టిడిపి నా వైసిపి నా అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.మరి టీడీపి లో కొనసాగుతున్న సదరు నాయకులకు టిడిపి కార్యకర్తలతో పని లేదో లేక టిడిపి కార్యకర్తలను ఇబ్బందుల పాలు చేసినందుకు వైసిపి నాయకులకు సహకరించి టిడిపి పార్టీనీ భ్రష్టు పట్టించాలని అనుకుంటున్నారో అర్థం కావడం లేదు గాని కొందరు నాయకుల తీరు చూస్తుంటే వారి స్వార్థం కోసం పార్టీ నీ,కార్యకర్తలను బలి చేస్తారా అని అనిపించక మానదు.

### ఆది నుండి ఆయనది అదే తీరు,,,

రాజంపేట నియోజకవర్గం లో ఆ నాయకునికి ఆది నుండి వైసిపి నాయకులు అంటే అధికప్రేమ ఎందుకో అర్థంకాక తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు. టీడీపి అధికారంలోకి వచ్చాకకూడా వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ఆ నాయకుడు అండగా నిలుస్తున్నార నే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. చంద్రబాబు స్పష్టంగా చెప్పినాకూడా టిడిపి నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారికి భరోసా ఇస్తున్నారు అంటే మరి ఆ నాయకులకు పార్టీ అధినేత మాట అంటే లెక్కలేదో లేక భవిష్యత్తులో టిడిపిలో మనకు మనుగడ ఉండదు అని నిర్ణయానికి వచ్చి ఇప్పటినుండి వైసిపికి దగ్గర ప్రయత్నాలు చేస్తున్నారో అర్థం కావడం లేదు కానీ కొందరు నాయకుల తీరు మాత్రం కష్టపడ్డ, దగాపడ్డ కార్యకర్తలకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తున్నది అన్నది సత్యం. మరి అధిష్టానం ఇలాంటి నాయకులపై చర్యలు తీసుకుని 2029 ఎన్నికలలో మరోసారి విజయానికి కారణమవుతున్న కార్యకర్తల బాధలు తీరుస్తారో లేక ప్రకటనలు చేశాం ఇంక మనకి సంబంధం లేదని వదిలేస్తారో వేచిచూడాలి. ఒకవేళ ఇలాంటి నాయకులను అడ్డు కట్ట వేయకపోతే మాత్రం 2029 ఎన్నికల వరకు ఎందుకు రాబోయే స్థానిక ఎన్నికల్లోనే టిడిపి ఒక్క బోర్లా పడడం ఖాయం.

## గ్రీవెన్సులో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు

– మునిసిపల్ కమిషనర్ కే.ప్రమీల వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ కే.ప్రమీల పేర్కొన్నారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.రింగ్ రోడ్డు మిలిటరీ కాలనీలో మున్సిపల్ నీరు చాలా రోజులుగా రావడం లేదని కాలనీలో నివాసం ఉంటున్న ఆదెప్ప కమిషనరుకు విజ్ఞప్తి చేయగా వెంటనే ఆ కాలనీకి నీరు సరఫరా చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా బి.కే.పల్లిలో రజకులకు కేటాయించిన ఎకరా స్థలాన్ని తహసిల్దార్ అనుమతిచ్చారని,మున్సిపాలిటీ అనుమతులు వస్తే అక్కడ దోబీ ఘాట్ ఏర్పాటుకు చేపడతామని రజక సంఘం నాయకులు ముసలికుంట నాగయ్య, ముద్దిమడుగు రామ్మూర్తి కోరగా సంబంధిత అర్జీని పరిశీలించి మున్సిపాలిటీ నుండి క్లియరెన్స్ ఇస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పట్టణ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం మున్సిపాలిటీ నందు నిర్వహించే ప్రజా ఫిర్యాదులకు పరిష్కార వేదిక నందు తమ సమస్యలను నేరుగా అర్జీలు రూపంలో సమర్పించవచ్చునన్నారు. మున్సిపల్ మేనేజర్ మనోహర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయితీకి బస్టాండ్ గేటు వేలంతో రూ 3.95 లక్షల ఆదాయం

డిఎల్పిఓ నాగరాజు

**తంబళ్లపల్లె మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె పంచాయితీ బస్టాండ్ గేటు మరియు దినసరి కూరగాయలు మార్కెట్ల వేలం పాటల ద్వారా రూ 3.95 లక్షల ఆదాయం సమకూరినట్లు డిఎల్పిఓ నాగరాజు తెలిపారు.సోమవారండిఎల్పిఓ, ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, సర్పంచ్ నీలూ మైనుద్దీన్, ఎంపీటీసీ కరీం ఆధ్వర్యంలో కార్యదర్శి రామకృష్ణ తంబళ్లపల్లె బస్టాండ్ గేటు మరియు కూరగాయల దినసరి మార్కెట్ బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో సిద్ధారెడ్డి గారి పల్లెకు చెందిన కే మహేష్ రూ 3.95 లక్షలకు బి. మహేష్ పాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ నాగరాజు మాట్లాడుతూ పంచాయతీకి వచ్చిన నిధులను అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు. పంచాయతీలో వీధిలైట్లు, పారిశు



ధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పన పై దృష్టి సారించి పన్నుల వసూళ్లలో చొరవ చూపాలని ఆదేశించారు. ఈ వేలం పాటలలో పరసతోపు పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులు, కార్యదర్శి సోమశేఖర్, పద్మావతి, భాస్కర్,వేలం పాట దారులు పురుషోత్తం, ఆనంద్ రెడ్డి, ఆకుల రెడ్డప్పరెడ్డి, జనసేన నరసింహులు, పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

–ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్, టి బాబు

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్, టీ బాబు తెలియజేశారు మండలంలోని, దేగన వారి పల్లి, మాచుపల్లి, మూలపల్లె క్రాస్ సిద్ధవటం తదితర గ్రామాల పెన్నా నది నుండి అక్రమ ఇసుక రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు సోమవారం బండి కనుమ రహదారిలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఆ ప్రాంతంలో ముమ్మురంగా తనిఖీలు చేపట్టి ఇసుక రవాణా తరలిపో కుండా కట్టడి చేశారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్,టీ బాబు మాట్లాడుతూ అక్రమ ఇసుకరవాణా జరగకు ండా మాపై ఉన్న అధికారుల ఆదేశాలతో కొన్ని పెన్నా పరివాహ ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అందులో భాగంగా బండి కనుమ రహదారిలో తనిఖీలు చేశామని రాత్రి వేళల్లో కూడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేపడతామని ఉచిత ఇసుక విధానం గృహ నిర్మాణాలకు మాత్రమే ఆయా గ్రామాల్లో వినియోగించుకోవాలని ఉచిత ఇసుక విధానం ముసుగులో ఇసుక అక్రమ రవాణా పాల్పడితే చర్యలు తప్పవని ఆయన అన్నారు



# పంచాయతీ నిధులు దుర్వినియోగాన్ని పాల్పడిన వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలి

పీలేరు పంచాయతీలో దుర్వినియోగం అయిన కోటి 40 లక్షల రూపాయలు రికవరీ చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం - పంచాయతీ కార్యాలయం వద్ద సీపీఐ ధర్నా

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మేజర్ పంచాయతీలో పంచాయతీ నిధులు కోటి 40 లక్షల రూపాయలు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై పోలీసు కేసులు నమోదు చేసి, దుర్వినియోగం అయిన నిధులు రికవరీ చేసి పంచాయతీ ఖజానాలో జమ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు డిమాండ్ చేశారు.పంచాయతీ నిధులు రికవరీ చేయాలని కోరుతూ సోమవారం పీలేరు పంచాయతీ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ప్రజల సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రజలు చెల్లిస్తున్న నిధులు పంచాయతీ




అభివృద్ధి కోసం ఖర్చు చేయకుండా సర్పంచ్ తన సొంత ఖజానాలో జమ చేసుకోవడం సిగ్గు చేటన్నారు.డీజిల్ బిల్లు, ప్లాన్ అప్రూవల్, ఇంటి పన్నులు, పంచాయతీ ఖజానాలో జమ చేయకుండా సర్పంచ్ సొంత ఖజానాలో జమ చేసుకున్నారని ఆరోపించారు.2024 జులైలో మదనపల్లి డిఎల్ ఫీవో ఇతర అధికారులు నిధులు దుర్వినియోగం పై విచారణ జరిపి ముగ్గురు పంచాయతీ అధికారులను సస్పెండ్ చేసి, సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేశారని, ఇప్పటికీ తొమ్మిది మాసాలు అవుతున్న ఇంతవరకు సర్పంచ్ పై చర్యలు తీసుకోలేదని, అతని నుంచి కోటి 40 లక్షల రూపాయలు రికవరీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనాజిల్లాస్థాయిఅధికారులుస్పందించి దుర్వినియోగంఅయినకోటి40 లక్షల రూపాయలు రికవరీ చేయాలని, దుర్వినియోగానికిపాల్పడినవారినిపోలీసు కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాపితంగాఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, పీలేరు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి నరసింహులు, ప్రజా నాట్య మండలి నాయకులు గుర్రప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్, ఏపీ రైతు సంఘంనాయకులు భాస్కర్ రెడ్డి,పరదేశి రెడ్డి, పాల్గొన్నారు

# ఎస్సీ ఏబీసీడి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

- కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు - సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మాలమహానాడు ధర్నా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ రాజ్యాంగ బద్ధం కాదని అది ఏనాటికైనా తుడిచిపెట్టుకు పోవాల్సిం దేనని మాల మహానాడు నాయకులు తెలిపారు.ఈ మేరకు రాజీవ్ రంజన్ కమిషన్ ఏకపక్ష నివేదికను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీ యమలా సుదర్శన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మావెంట ఉందని,రాజ్యాంగం ద్వారా మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాజీవ్ రంజన్ కమిషన్ ఏకపక్ష నివేదిక చెల్లదన్నారు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ రాజ్యాంగబద్ధం



కాదన్నారు.రాబోయే కాలంలో ఇది మరల తుడుచు పెట్టుకుపోవడం ఖాయమన్నారు. కూటమి పాలన త్వరలోనే అంతం అవుతుందన్నారు.నేటి కులగనణ ప్రకారం విభజనపై చర్చించాలన్నారు.క్యాబినెట్‌లోచేసిన తీర్మానాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాలలంతా ఐక్యమై ఉద్యమ పోరాటాలకుసిద్ధమౌతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మహానాడు నాయకులు గుండా మనోహర్,మల్లెల మోహన్,కొప్పల రామచంద్ర,ప్రశాంత్, వెంకటరమణ, శ్రీరాములు,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధితో నిరుపేదల జీవితాలకు భరోసా

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ చేయూత - టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** సీఎం సహాయనిధి పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తుందని అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు. గతంలో అనారోగ్యకారణాలతో వైద్యం చేయించుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంగళ్లుకు చెందిన కరమల మునాచారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ చొరవతో వైద్యఖర్చులను సీఎం




రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్ రూపంలో అంగళ్లు టిడిపి కార్యాలయంలో అందజేశారు.పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు నిర్విరామ కృషి చేస్తున్నారన్నారు. పెద్ద జబ్బులకు ఇతర రాష్ట్రాల్లోని వివిధ నగరాలలో వైద్యం చేయించుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన చెక్కులను అందజేసి అండగా నిలుస్తున్నారని కొనియాడారు.కూటమి ప్రభుత్వం విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని వెల్లడించారు.

# వేసవిలో కార్మికులు అప్రమత్తం ఉండాలి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** వేసవి ఉష్ణోగ్రతలో దృష్టిలో పెట్టుకొని కార్మికులుఅప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని జిల్లా కార్మిక శాఖ ఇంచార్జ్ అధికారి డి వి రంగ రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూకార్మికుల రక్షణకు యాజమాన్యంలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికలను అనుగుణంగా రాష్ట్రకార్మికకమిషనర్‌శేషగిరి బాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. కర్మాగారాలు దుకాణాలు సంస్థలో పనిచేసేవారు భవన నిర్మాణ కార్మికులు వలస కూలీలు తీసుకోవలసిన జాగ్రత్తలపైఇదివరకేపలుసూచనలు చేసినట్లు వివరించారు.కార్మికుల పని గంటల్లో మార్పు చేయాలన్నారు. పని ప్రాంతంలో చల్లని నీరు నీడ వసతి కల్పించాలని కోరారు. వైద్య సిబ్బందితో సమయం చేసుకొని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్,ఐవిఫ్లూయిడ్స్,అత్యవసరం మందులనుసమకూర్చుకోవాలనిచెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకుబహిరంగకార్మికుల పని వేళలు మార్పు చేయాలని డీహైడ్రేషన్ నివారణ మార్గాలను అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## ఘనంగా శివాలయంలో మండల పూజ ,శివపార్వతుల కళ్యాణోత్సవం

**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ కడవకుటి వాండ్ల పల్లి సమీపంలో బండపై వెలసిన శివాలయం లో సోమవారం మండల పూజ శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా ఆలయ నిర్వహకులు నిర్వహించారు. ఉదయం మహాగణపతి పూజ మరకత శివలింగానికి పంచలోహ ఉత్సవమూర్తుల. పార్వతి.వినాయకుడు ధ్వజ స్థంభం.నంది. విగ్రహాలకురుద్రాభిషేకపూజలు. అభిషేకాలు చేశారు. అనంతరం 10.30 గంటల కు శివపార్వతులకళ్యాణం.సాయంత్రం గ్రామోత్సవం అన్నదాన కార్యక్రమం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి పార్వతి గణపతి ధ్వజస్తంభము. మూల విగ్రహాల తో పాటు ఉత్సవమూర్తులు శివపార్వతులు మకర తోరణం. కడపకు చెందిన ప్రముఖులు ఎం రాధాకృష్ణ విజయలక్ష్మి మన్నేరు జనార్ధన. భానులత. శ్రీనివాసులు. లక్ష్మీ కళ. సన్నీ. లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు.



మండల పూజ, శివపార్వతుల కళ్యాణోత్సవం

# అంబేడ్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**పీలేరు మేజర్‌న్యూస్ :** ఈ నెల 22న తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం దుబచర్లలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని నేడు పీలేరు మాలమహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పీలేరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శనలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయటం రాజకియ కోణంలో చూడాలా లేకపోతే ఏంటి అనేదానిపై మాల మహానాడు పూర్తిగా నిజ నిజాలను బయటపెట్టే విధంగా పోలీసులతో కాకుండా సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయాలని దేశంలో అన్ని కులాలు కూడా అంబేద్కర్ ని ఆరాధిస్తున్నారు ఇలాంటి సందర్భాల్లో మరి చెప్పుల దండ వేయటం సమాజంలో సిగ్గు చేటు అని ప్రభుత్వాలు ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని చట్టాలు కూడా విగ్రహాల జోలికి వస్తే చాలా తీవ్ర పరిణామాలు ఉండేలా చట్టాల సవరణలు చేయాలని విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులు ఎంతటి వారినైనా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ తో పాటు రాజా ద్రోహం కేసు నమోదు చేసి జీవితంలో జైలు నుండి బయటకు రాకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి




మరొక్కసారి అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టుకున్న ఇలాంటి హేయమైన చర్యలు చేసిన శిక్ష ఇలా ఉంటాదా అనే భయం ఏర్పడేలా చట్టాలు చేయాలని వెంటనే నిందితులను పట్టుకుని వారిపై చర్యలు తుసుకోవాలని లేకపోతే మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టడానికి ఏమాత్రం వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ధ్వజమెత్తారు కార్యక్రమంలో జాతీయ అంబేడ్కర్ సేవా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండ్లూరు రాజేశ్వరి, మాలమహానాడు మహిళా అధ్యక్షురాలు నంద్యాల నాగేశ్వరమ్మ, బిస్మిల్లా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు రహమత్ పీర్, పట్టణ ఉపాధ్యక్షులు వి. చంద్రశేఖర్, ఆటో కార్మికులు మస్తాన్, ఖాదర్ వలి, బాబు నాయుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చింతకాయల రామమూర్తి, బి. సి. నాయకులు చక్కెర వెంకటరమణ మాలమహానాడు కార్యవర్గ సభ్యులు అర్పింట్ రెడెప్ప అంబటి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతిని ప్రేమించండి - భవిష్యత్తును కాపాడండి



## ప్రకృతి ఒడిలో విద్యార్థులకు అనుభవాలు - ఐఎస్ఎఫ్ అధికారి శ్రీకాంత్



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** అడవులు మానవ ప్రపంచానికి అత్యంత దగ్గరగా ఉంటాయని అడవులను పరిరక్షించడం ప్రతి పౌరుని బాధ్యత అని అడవుల గురించి తెలియజేయుటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేచర్ క్యాంపులో భాగంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ సాయి భారతి పాఠశాలలో విద్యార్థులతో ఫారెస్ట్ అధికారులు అడవుల యొక్క అనుభవాలను ప్రత్యక్షంగా తెలియజేస్తూ వినూత్న సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ ఎస్ ఎఫ్ అధికారి శ్రీకాంత్ హాజరయ్యి విద్యార్థిని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి అడవుల యొక్క ప్రాధాన్యతను అర్థాన్ని పరమార్థాన్ని స్వయంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు మానవాళికి అవసరమని ప్రాణవాయువు కావాలన్నా, వర్షాలు కురిసి పంటలు పండాలన్న విస్తారమైన అడవులు కచ్చితంగా కావాలని ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి చెట్లను పెంచాలన్నారు. పచ్చదనాన్ని ప్రత్యక్షంగా చూడాలన్నారు. ప్రకృతిలో అనుభూతిని అడవుల ద్వారా పచ్చదనాన్ని రుచి చూస్తూ ఆస్వాదించాలన్నారు. విద్యార్థులందరూ పచ్చదనమైన ప్రపంచంలో నడయాడాలన్నారు. అడవుల ప్రాముఖ్యత పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రకృతి భగవంతుడు ఇచ్చిన వరమని దాన్ని కాపాడుకోవడంలో మనిషి పాత్ర ముఖ్యమైందని ప్రకృతి ఎల్లప్పుడూ పచ్చదనం ఇస్తుందని దాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అడవులు విచిన్నమైతే వాతావరణంలో మార్పులు కచ్చితంగా ఉంటాయని వాటిని మనిషి ఎదుర్కోవడంలో సమస్యలు కూడా ఉంటా యన్నారు. అడవులు మనిషికే కాదని వన్యప్రాణులకు జంతు జాలములకు బ్రతికేందుకు విహరించేందుకు అవసరమన్నారు. జంతు జీవన విధానానికి కూడా అడవులు అవసరం అన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండలం సోమశిల వెనుక జలాలట్యాంకువద్దకువిద్యార్థులను అధికారులు స్వయంగా తీసుకెళ్లారు. వెనుక జలాల నీటిని విద్యార్థులకు చూపిస్తూ ప్రాముఖ్యతను వివరించారు. ఆ ప్రాంతంలో చుట్టూ అడవులు ఉన్నందున ప్రాముఖ్యతను వివరించారు. ఏకో టూరిజం అనేది ప్రకృతి పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని చేపట్టే పర్యాటకం. మానవజాతి, జంతు జాతి అంతా ప్రకృతికి దగ్గరగా ఉన్నామన్నారు. మనమందరము ప్రకృతిని కాపాడితే భావితరాలకు బహుమానంగా ఇచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. మొక్కల యొక్క విలువలను తెలియజేస్తూ అవగాహన కల్పించేందుకు ఒంటిమిట్ట మండలం మండపం పల్లె నర్సరీ కేంద్రానికి విద్యార్థులను తీసుకెళ్లి వాటి విలువలను విత్తనాలు వేసిన తర్వాత ఏ విధంగా మొలకెత్తుతాయి ఆ మొక్కలు పెరిగి వృక్షాలుగా అయ్యేందుకు ఎంత సమయం పడుతుంది అన్న అంశాలను వివరించారు. కావున ప్రతి ఒక్కరూ అడవులను రక్షించాలని మహోన్నతమైన బాధ్యత అందరి పైన ఉందని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది డిఆర్ఓ నాగు బాబు, ఎఫ్ ఎస్ ఓ బ్రహ్మయ్య, సరోజ, పాఠశాల సిబ్బంది సుబ్బరామయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.



# క్షయరహిత సమాజ స్థాపనకి కృషి చేద్దాం

## - ఆరోగ్యవరం మెడికల్ సెంటరులో క్షయ నివారణ ర్యాలీ




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మదనపల్లి టీబి యూనిట్ అధ్యక్షతన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ నందు ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కే.పి.రవీందర్ ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థినులతో మరియి ఆరోగ్యవరం సిబ్బందితో క్షయ నివారణ ర్యాలీ చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్,డాక్టర్ సందీప్ జెండా ఊపి ఆరోగ్యవరం సెంటర్ నుంచి తురకపల్లి మీదుగా ప్రజలకు క్షయవ్యాధి అవగాహనా కల్పిస్తూ,విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మరియు డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ఈ రోజు ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో క్షయవ్యాధి ఒక అంటువ్యాధిగా మిగిలిపోయింది,దీని వలన ప్రతి సంవత్సరం దాదాపు ఒకటిన్నర మిలియన్ల మంది ప్రజలు,ఎక్కువగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో మరణిస్తున్నారు.ఇది 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయవ్యాధికి కారణమైన టీబీ బాసిల్లస్‌ని కనుగొన్నట్లు ప్రకటించడం ద్వారా శాస్త్రీయ సమాజాన్ని ఆశ్చర్యపరిచిన రోజును స్మరించుకుం టుంది.బెర్లిన్‌లో కోచ్ ప్రకటన సమయంలో,టీబీ యూరప్ మరియు అమెరికాలలో విజృంభిస్తోంది,దీనివల్ల ప్రతి ఏడుగురిలో ఒకరు మరణిస్తున్నారు.కోచ్ యొక్క ఆవిష్కరణ టీబీని నిర్ధారించడానికి మరియు నయం చేయడానికి ఉపయోగ పడుతుంది.మైక్రో బ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా కారణంగా టీబీ వస్తుంది.ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేయడమే కాకుండా ఒక్కోసారి మూత్రపిండాలు, వెన్నెముక,మెదడు,గర్భాశం వంటి కీలక అవయవాలను సైతం ప్రభావితం చేస్తుంది. ఇలాంటి ప్రమాదకరమైన మహమ్మారిపై 2030 నాటికి టీబీపై విజయం సాధించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కూడా లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకెళు ్తందన్నారు.ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం జరుపుతున్నారు.రోగనిరోధక శక్తి బాగా తక్కువగా ఉన్న వారిలో బ్యాక్టీరియా సోకిన కొద్ది రోజుల్లోనే లక్షణాలు బయటికి కనిపించవచ్చు.మరికొందరిలో ఏళ్ల తరబడి బాక్టీరియా ఉండిపోయి,ఎలాంటి లక్షణాలు బయటికి కనిపించకపోవచ్చు.కానీ, వ్యాధి సోకిన రెండు నుంచి ఐదేండ్లలోపు వ్యాధి లక్షణాలు తీవ్రమవుతాయి.టీబీ పూర్తిగా నయం కావడానికి క్రమం తప్పకుండా మందులు వాడుతూ,డాక్టర్ పర్యవేక్షణలో ఉండటం అవసరం మందులు కనీసం 6 నెలలపాటు వాడాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాలలో 18-24 నెలల పాటు కూడా చికిత్సను పొడిగించాల్సి రావచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి టీబి విభాగం సిబ్బంది దయాలన్, ప్రభాకర్,శాంతి,వనజ కుమారి ఆరోగ్య వరం సిబ్బంది రెవి నెల్సన్,సౌందర్య,క్రిస్టినా,సురేష్,మోసెస్,ఏసుదాస్ మరియు సిబ్బంది,నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



## టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి మండలం, గొర్లముదివీడు గ్రామం, బాలిరెడ్డి గారిపల్లెలో సోమవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చెప్పడం జరుగు తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో నూతన బోర్లు, పైప్ లైన్లు తదితర నీటి సమస్యకు సంబంధించిన పనులను చేపట్టి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా నేడు బాలిరెడ్డిగారిపల్లెలో నూతన బోరును ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ మనోజ్ చంద్ర ఆధ్వర్యంలో క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు వస్తే,దగ్గు తో పాటు జ్వరం రావడం,బరువు తగ్గడం,ఆకలి మందగించటం వంటి లక్షణాలు కనపడితే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గల్ల పరీక్ష చేయించుకోవాలని, మందులు ఉచితంగా క్షయ వ్యాధిగ్రస్తులకు అందజేస్తారని ఆయన తెలియజేశారు. మనందరి పంతం టీబి అంతం, ఇది ఓడిపోతుంది దేశం గెలుస్తుంది, చేయిచేయికలుపుదాంటీబి ని తరిమికొడదం, నినాదాలతోర్యాలీకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరోహరమ్మ, కుమారి, బివి కృష్ణయ్య, సుబ్బారెడ్డి, శరత్ చంద్ర, ఏఎన్ఎంలు ఐదు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరంక్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన స్థానిక ల్యాబ్ టెక్నీషియన్ ప్రసన్న మనోహర్, ఎమ్ ఎల్ హెచ్ పి కోటేశ్వరయ్య, ఏఎన్ఎం కళావతి, ఆశ సునీత లకు క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చేయకండి

పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :**అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులనుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలన్నారు. బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత నిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లాపోలీస్‌కార్యాలయానికిరాలేనటువంటిప్రజలు జిల్లా లోని పోలీస్‌స్టేషన్లో,సర్కిల్‌కార్యాలయాలు,సబ్‌డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునిసూచించారు. సదరుఫిర్యాదులనుప్రజా సమస్యల పరిష్కారవేదికఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయంచేయడంజరుగుతుందనిజిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

# మనందరి పంతం - టిబి అంతం




**పీలేరు మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్షయ దినోత్సవమును పురస్కరించుకుని కంభంవారిపల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మ మాట్లాడుతూ గాలి తుంపర్ల ద్వారా సమాజంలో వేగంగా వ్యాప్తి చెందే వ్యాధులలో క్షయ వ్యాధి ఒకటని, కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యాధి లక్షణాలైన రెండు వారాలకు మించిన దగ్గు,సాయంత్రాలలో జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు రక్తం పడటం, ఛాతిలో నొప్పి ఉంటే దగ్గర్లోని ప్రాథమికఆరోగ్య కేంద్రాలలో వైద్యున్ని సంప్రదించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణైన వ్యక్తులకు ఉచిత చికిత్సతో పాటు నెలకు వెయ్యి రూపాయలచొప్పునఆరునెలలపాటు ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో అంకిత భావంతో పనిచేసినందుకు గాను తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నఆరోగ్యసిబ్బందిరహీనబేగం, భావన, లోకేశ్వరి అన్నమయ్య జిల్లా స్థాయిలో రాయచోటిలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ చేతుల మీదుగా ప్రశంశా పత్రాలు అందుకున్నారనిపీలేరు సామాజిక వైద్యశాలలోనిర్వహించినకార్యక్రమంలోఆరోగ్యపర్యవేక్షకులుపురుషోత్తం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా జ్ఞాపికని అందుకున్నారని, వారికి అభినందనలు తెలియజేశారు .కార్యక్రమంలో డాక్టర్ అర్చన, పర్యవేక్షకులుభాగ్యలక్ష్మి,రమాదేవి,రుక్మిణిఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆదేశం – కురవంక,28వ వార్డు సచివాలయాలు ఆకస్మిక తనిఖీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలని శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశించారు. సోమవారం కురవంక,28వ వార్డు సచివాలయాలని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఎమ్మెల్యే సచివాలయం తనిఖీ నిర్వహించిన సమయంలో ఇద్దరు సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉండడంతో హాజరు నమోదు రిజిస్టర్లు నందు సంతకాలు పెట్టి సచివాలయంలో అందుబాటులో లేని సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు ఎంపీడీవో తాజ్ మస్రూరుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం5:00వరకుఅందుబాటులోఉండాల్సినసిబ్బంది సచివాలయంలో అందుబాటులో లేకపోవడం బాధిత్యారహిత్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బెల్లె రెడ్డిప్రసాద్,కప్పల శ్రీరాములు, వినోద్,తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కట్టా దొరస్వామి నాయుడు తదితరులు ఉన్నారు.



# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సుండుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ ఫరహ ఖానమ్ మరియు వైద్య సిబ్బంది ర్యాలీ జరిపి డాక్టర్ మాట్లాడుతూక్షయవ్యాధిఅంటువ్యాధి వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు వెలువడే తుంపరల ద్వారా గాలిలో కలిసి ఇతరులకు వస్తాదని రెండు వారాలకు మించి ఎడతెరిపిలేని దగ్గు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో గళ్ళపరీక్ష చేయించుకోవాలి. నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తామని ప్రజలందరూ టీబీ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాలని టీబి రహిత భారత్ కు సహకరించాలని క్షయ ముగింపు పలుకుదామని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రవీంద్ర నాయక్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ రెడ్డి మరియు వైద్య సిబ్బందిపాల్గొన్నారు

# క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించండి

వైద్యులు బ్రహ్మకుమారి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధులు పట్ల తగిన జాగ్రత్త లుతోపాటు మాస్కులు తప్పక వాడాలని రైల్వే కోడూరుప్రభుత్వాసుపత్రివైద్యులు బ్రహ్మకుమారి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి మాట్లాడుతూ తప్పనిసరిగావ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్తలతో పాటు మాస్కులు వాడాలని లేని పక్షంలో కూడా ఇతరులకు కూడా ఈ వ్యాధి ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఆశా వర్కర్లు క్షయ వ్యాధి గ్రస్తుల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండడం లేదనివారికితగినసూచనలుసలహాలు ఇవ్వడం లేదని ఆమె అన్నారు . పట్టణంలో ఈకేసులుఎక్కువగావస్తున్నాయని పూర్తిస్థాయిలో తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వ్యాధి ప్రభులేఅవకాశంఎక్కువగాఉందని బ్రహ్మకుమారిఅన్నారు. వైద్యులు గురు మహేష్, డాక్టర్‌సాయిఎన్జీవోఅధ్యక్షులు పోలి చర్లఓబు లేష్‌ఆశావర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రంజాన్ - కా - తోఫా

– వ్యవస్థాపక అధ్యక్షులు అబూబక్కర్ సిద్ధిక్ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** దాన,ధర్మాలకు చిహ్నమైన పవిత్ర రంజాన్ మాసం ఈద్ సందర్భంగా మదనపల్లిలో పూట గడవని నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 12 రకాల నిత్యావసర సరుకుల కిట్ రంజాన్ కా తోఫా రూపంలో ఇస్తున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా రంజాన్ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు రంజాన్ కా తోఫాను హెల్పింగ్ మైండ్స్ బృందం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మదనపల్లిలో ఈద్ సందర్భంగా అందిస్తున్న రంజాన్ – కా – తోఫా కోసం 9502461515 అనే మొబైల్‌నెంబరుని సంప్రదించాలని కోరారు. కావున ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గంలోని నిరుపేద ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ మూర్తి,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఆబిద్, దినకర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# హాజరత్,మౌజంలకు ఎమ్మెల్యే సొంత నిధులతో రంజాన్ తోఫా



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బి.కొత్తకోట పట్టణం మండలంలోని మసీదులలో విధులు నిర్వహిస్తున్న హాజరత్,మౌజంలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తన సొంత నిధులతో రంజాన్ కానుకను బి.కొత్తకోట పట్టణంలోని మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ ఫామ్ హౌస్ నందు మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా మసీద్ హాజరత్, మౌజంలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ పేర్లపై ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం పరమపవిత్ర మైందన్నారు. 31 రోజులపాటు ముస్లిం సోదరులు కఠోర ఉపవాసదీక్షలు ఉంటారన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం ప్రజలు సోదర భావంతో మెలిగి మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని ప్రశంసించారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట మండలం వైసిపి కన్వీనర్ ప్రదీప్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మాలిక్,బి.కొత్తకోట పట్టణం వైసిపి కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ,వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ,మాజీ వైసిపి పట్టణ కన్వీనర్ జాఫర్,కో-ఆప్షన్ మెంబర్ నాసర్, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి,వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్ బాషా,వైసీపీనాయకులు సద్దాం,గట్టు తన్వీర్, నక్క సంతోష్,రఫీ,సాయి పాల్గొన్నారు.



# మోటార్ సైకిల్‌ను ఢీకొన్న కారు

– తండ్రి కొడుకు తీవ్రగాయాలు



**రామాపురం మేజర్‌న్యూస్** : కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారి మండల పరిధిలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్‌ను కారు ఢీకొన్న ఘటనలో తండ్రి కొడుకులు తీవ్ర గాయాల పాలైనట్లు రామాపురం పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు మండల కేంద్రంలోని పాత రామాపురంనికి చెందిన. వెన్నుపూస నరేంద్ర తన కుమారుడు యాస్విక్ ప్రసాద్ ఇద్దరూ సోమవారం మోటార్ సైకిల్ లో రాయచోటి నుండిరామపురానికిబయలుదేరి వస్తుండగా మార్గమధ్యంలోకి రాగానే రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపం రాగానే కడప వైపు నుండి కారు ముందు వస్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయే ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీ కొట్టడంతో తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయ పడ్డ వారిని 108 సహాయంతో రాయచోటి ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.


# విద్యార్థులకు యూనిఫాంను పంపిణీ చేసిన కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి

**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలకేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం అ కళాశాల ప్రిన్సిపల్ శ్యామల దేవిను స్కౌట్ అండ్ గైడ్ యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, విలువలను పెంపొందించడం కోసం స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లును పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పీ.ఎం. శ్రీ. నిధులు రూ.30 వేలతో స్కౌట్స్ అండ్ గైడ్ యూనిఫాం కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు ప్రేమ్ సాగర్, పెద్దయ్య. గైడ్ కెప్టెన్లు శివలీల.చంద్రసేన. పాధ్యాయులు పాల్గొన్నారు.



# చేయిచేయి కలుపుదాం...క్షయవ్యాధిని తరిమికొడుదాం

– ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్చనబాబు పిలుపు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చేయి..చేయి కలుపుదాం క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దామని మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రి ఇన్చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్చనబాబు తెలిపారు. ప్రపంచక్షయనివారణదినోత్సవంసందర్భంగా సోమ వారం మదనపల్లె టీబి యూనిట్ ఆధ్వర్యంలో టీబి యూనిట్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఏ.ఆర్.టి,ఐ.సీ.టి.సిజనచేతన, ఆర్.ఆర్. ఎస్ స్వచ్ఛంద సంస్థల సిబ్బందితో పట్టణంలో క్షయనివారణ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన బాబు,అర్ఎంఓ డా.మసుధ్ సుకూర్ కు క్షయవ్యాధి అవగాహన కల్పిస్తూ,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో క్షయవ్యాధి అంటువ్యాధిగా మిగిలిపోయిందన్నారు. దీనివల్ల ప్రతి ఏటా దాదాపు ఒకటిన్నర మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయవ్యాధికి కారణమైన టీబీ బాసిల్లస్‌ని కనుగొన్నారని తెలిపారు. మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే బ్యాక్టీరియా కారణంగా క్షయ వస్తుందన్నారు. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేయడమే కాకుండా మూత్ర పిండాలు, వెన్నెముక, మెదడు,గర్భాశం వంటి కీలక అవయవాలను సైతం ప్రభావితం చేస్తుందన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మహమ్మారిపై 2030 నాటికి క్షయపై విజయం సాధించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకెళు తుందన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. హెచ్‌ఐవీ పేషెంట్లు, డయాబెటిస్ మెల్లిటస్,పోషకాహార లోపం ఉన్నవారిలో,కిడ్నీ వ్యాధుల తో బాధపడుతున్న వారిలో,కిడ్నీ మార్పిడి తర్వాత,కరోనా వైరస్,ఆటో ఇమ్యూన్ వ్యాధులున్న రోగులు, క్యాన్సర్ కీమోథెరపీలో ఉన్న రోగులకు టీబీ ఎక్కువగా సోకుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారన్నారు. 6నెలలు సక్రమంగా మందులు వాడితేవ్యాధిపూర్తిగా నయమౌ తుందని తెలియజేశారు. టీబీ నిర్మూలన కోసం జాతీయ వ్యూహాత్మక ప్రణాళిక (ఎన్ఎస్పి) సంస్థ 2017-2025 మధ్య కాలంలో వ్యాధిపై వ్యూహాత్మకంగా సమరం సాగిస్తోందన్నారు. "డిటెక్ట్- ట్రీట్-ప్రివెంట్-బిల్డ్"వంటి వ్యూహాలతో ముందుకెళ్లి క్షయ నివారణకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె టీబివిభాగంసిబ్బందిదయాలన్,ప్రభాకర్,శాంతి,వనజకుమారి ప్రభుత్వ ఆసుపత్రిసిబ్బంది,నర్సింగ్ గ్రేడ్1 సూపరింటెం డెంట్ మంజు, నాగశ్రీ, వరలక్ష్మి,కృష్ణ కుమారి,ఆసుపత్రి సిబ్బంది, ఏ.ఆర్.టి,ఐ. సి. టి.సి, జనచేతన,ఆర్.ఆర్.ఎస్ స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ వర్కర్లు పాల్గొన్నారు.

# ముదివేడు జాతరలో అర్ధనగ్న రికార్డింగ్ డ్యాన్సులు సంస్కృతికి విరుద్ధం

– ఇది పోలీస్ వైఫల్యానికి నిదర్శనం – టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** దండు మారెమ్మ జాతరలో అర్ధనగ్నంగా రికార్డింగ్ డాన్స్ చేయించిన వారిపై పోలీసులు నామమా త్రపు కేసులు పెట్టి చేతులు దులుపుకోవడం సమంజసం కాదని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ విమర్శించారు. సోమవారం తన కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్.జే వెంకటేష్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పడమటి మండలలో సిటిఎం జాతర తరువాత గొప్పగా జరిగే ముదివేడు దండు మారెమ్మ జాతరకు మన రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు,తెలంగాణ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని తెలిపారు. అయితే సంస్కృతి,సంప్రదా యాలకు తిలోద



కాలు ఇచ్చిన కొంత మంది వైసిపి నాయకులు సభ్యసమాజం తలదించుకునే విధంగా నగ్నంగా రికార్డింగ్,డిజే డ్యాన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు చూపించారు. ఇలాంటి అసభ్య ఘటనలపై పోలీసులు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత పెట్రేగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఇలాంటి వాటిని ప్రోత్సహించదన్నారు. అక్కడ విధులు నిర్వహించిన పోలీసు అధికారులు అడ్డుకోవడంలో వైఫల్యం చెందడం జరిగిందని విమర్శించారు. అక్కడ విధులను నిర్వర్తిస్తూ వేడుక చూసి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు నిఘా విభాగం ఏంచేస్తోందని ప్రశ్నించారు. నేరం జరగకముందే అడ్డుకోవాలని జరిగిన తరువాత కేసులు నమోదు చేస్తామని చెప్పడం వారి వైఫ ల్యానికినిదర్శన మన్నారు. ఇప్పటికైనాజిల్లా ఉన్నతాధికారులు స్పందించి మరోసారిఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# టీడీపీ నాయకుడు సురేంద్ర యాదవ్ పై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేత

– చివరికి న్యాయమే గెలిచిందంటూ స్పష్టం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పై పెట్టిన నాలుగు కేసులను మదనపల్లె సెకండ్ ఏడీజే జడ్జి కొట్టివేశారు. గత వైసీపీ పాలనలో అప్పటి ముదివేడు ఎస్.ఐ సుకుమార్ ఇతనిపై 2019,2021లో విడతల వారిగా నాలుగు కేసులు నమోదు చేశారు. 2019లో టీడీపీ కార్యకర్తను ఎస్ఐ ఓకేసులో స్టేషనుకు పిలిపించాడు. ఇతన్ని వదలమని స్టేషనుకు వెళ్లినందుకు ఇతనిపై రెండో ముద్దాయిగా కేసు నమోదు చేశారు. 2021లో కందికుంట వెంకట ప్రసాద్ విశ్వం కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అనుమతి లేకుండా పెట్టించాడని ఓకేసు,అదే సంవత్సరంలో సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులను ఇనామినేషన్ చేయాలని ఉద్దేశంతో సురేంద్ర యాదవ్ అడ్డుగా ఉన్నాడని మండలంలోని గొల్లపల్లె కోళ్లఫారంలో మద్యం నిల్వల పేరుతో ఇంకో కేసు నమోదు చేశారు. అంతేగాకుండా విశ్వం కళాశాల దగ్గరున్న పెట్రోల్ బంకు వద్ద గల సురేంద్ర యాదవ్ బిల్డింగులో అక్రమ మద్యం ఉందని మరో కేసు బనాయించారు. పూర్వాపరాలు విచారించిన మీదట ఇవన్నీ రాజకీయ దురుద్దేశంతో పెట్టినవేనని విచారణలో వెల్లడైంది. దీంతో అక్రమ కేసులని వీటిని జడ్జి కొట్టివేశారు. ఈ సందర్భంగా సోమవారం సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ వైసీపీ నాయకుల మెప్పు కోసం అప్పటి ఎస్ఐ సుకుమార్ తనపై అక్రమంగా తప్పుడు కేసులు బనాయించార న్నారు. ఆలస్యంగానైనా న్యాయం గెలిచిం దన్నారు.




తనపై తప్పుడు కేసులు పెట్టి అటు ఆర్థికంగా,ఇటు సమయం వృధా చేయడమే కాకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిన నాటి ఎస్.ఐ.సుకుమారుపై ప్రైవేటు కేసు వేయనున్నట్లు ఆయన తెలిపారు.

సూర్య
www.suryaa.com
ANNAMAIAH
అన్నమయ్య జిల్లా


# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజి




**నియంత్రణ - సమన్వయ వ్యవస్థ**

**1.అమ్మిన్ సెల్యులాడ్ సెల్యులే అనగా**
1. ప్రతి కణం విభజన చెందుతుంది.
2. ప్రతి కణం పిల్ల కణాలను ఏర్పరుస్తుంది.
3. ప్రతికణం అంతకు ముందున్న కణం నుండి ఏర్పడుతుంది.
4. ప్రతికణం తరువాతి తరం కణాలను మరియు సంఖ్యను నిర్ణయిస్తుంది.

**2. ఒక జాతి జీవులలోని క్రోమోజోమ్‌లు సంఖ్య ఎన్ని తరాలు మారినా నిర్దిష్టంగా, ఒకే విధంగా ఉండుటకు తోడ్పడే కణవిభజన రకం?**
1. సమ విభజన
2. క్షయకరణ విభజన
3. సమ విభజన, క్షయకరణ విభజన
4. యస్-దశ

**3. ఏ రకమయిన కణ విభజనలో కణం ఎన్నిసార్లు విభజన చెందినప్పటికీ క్రోమోజోమ్‌ల సంఖ్య స్థిరంగా ఉంటుంది?**
1. సమ విభజన
2. క్షయకరణ విభజన
3. సమవిభజన, క్షయకరణ విభజన
4. క్షయకరణ విభజన-1

**4. కణచక్రంలోని దశలు వరుసగా ?**
1. $M \rightarrow G_1 \rightarrow S \rightarrow G_2$
2. $G_1 \rightarrow G_2 \rightarrow M \rightarrow S$
3. $S \rightarrow M \rightarrow G_1 \rightarrow G_2$
4. $G_1 \rightarrow S \rightarrow G_2 \rightarrow M$

**5. మైటస్ అనగా?**
1. రంగురంగుల నిర్మాణాలు
2. సన్నని దారాలు
3. దళసరి దారాలు
4. కడ్డీ వంటి నిర్మాణాలు

**6. క్రింది వాటిలో విభజన చెందని కణాలు ?**
ఎ. గుండె కణాలు బి. రక్తకణాలు
సి. ఎముక మజ్జ కణాలు
డి. మెదడు కణాలు
1. ఎ,బి,సి 2. ఎ,బి,డి
3. ఎ,డి 4. ఎ,సి,డి

**7. కణచక్రంలో ఎమ్ దశకు, యస్ దశకు మధ్య ఉన్న దశ?**
1. $G_1$ 2. $G_2$
3. $G_1$, $G_2$ 4. $G_0$

**8. సరైన వాటితో జతపరుచుము.**
1. థియోడార్ బావెరి ఎ. ఒక జాతి జీవులలోని క్రోమోజోములు సంఖ్య ఎన్ని తరాలు మారినా నిర్దిష్టంగా ఒకే విధంగా ఉంటుంది.
2. ఆగస్ట్ వీస్‌మాన్ బి. కణవిభజన సమయంలో కణ కేంద్రకంలో దారపుపోగుల వంటి నిర్మాణాలు నిలువుగా చీలుతాయి.
3. విల్ హెల్మ్ లేక్స్ సి. ప్రతి క్రోమోజోమ్ అనువంశికతకు కారణమైన జన్యువులను కలిగి ఉంటుంది.
4. వల్టర్ ఫ్లెమింగ్ డి. క్షయకరణ విభజనకు సంబంధించిన సమాచారాన్ని నిర్ధారించారు.
1. డి,సి,బి,ఎ 2. డి,సి,ఎ,బి
3. డి,ఎ,సి,బి 4. డి,బి,సి,ఎ

**9. కణవిభజనకు అవసరమయ్యే వివిధ పదార్థాల ఉత్పత్తి జరిగే దశ?**
1. ప్రథమ దశ 2. మధ్యదశ
3. అంత్యదశ 4. అంతర్దశ

**10. కణవిభజన మొక్క ఏ దశలో సాధారణ సూక్ష్మదర్శిని క్రింద కనిపించని క్రోమోజోమ్‌లను గుర్తించారు?**
1. ప్రథమదశ 2. చలనదశ
3. అంత్యదశ 4. అంతర్దశ


**11.ఒక కణం ఐదుసార్లు సమవిభజన చెందితే ఎన్ని పిల్ల కణాలు ఏర్పడుతాయి?**
1. 10 2. 20
3. 16 4. 32

**12. కణవిభజనలోని దశలు సరైన క్రమములో గుర్తించుము.**
ఎ. అంత్యదశ బి. చలనదశ
సి. మధ్యదశ డి. ప్రథమదశ
ఇ. అంతర్దశ ఎఫ్. సైటోకైనసిస్
1. డి,సి,బి,ఎ,ఇ,ఎఫ్
2. డి,బి,సి,ఎ,ఇ,ఎఫ్
3. ఇ,డి,సి,బి,ఎఫ్,ఎ
4. ఇ,డి,సి,బి,ఎ,ఎఫ్

**13. సరైన వాటితో జతపరుచుము.**
1. అనువంశిక సూత్రాల పునఃపరిశీలన ఎ. రాబర్ట్ రెమెక్
2.అమ్మిన్ సెల్యులాడ్ సెల్యులే సిద్ధాంత ప్రతిపాదన బి. ఆగస్ట్ వీస్‌మన్
3. పిండకణాలపై పరిశోధన సి. గ్రెగర్ మెండల్
4.ఎన్నిసార్లు కణవిభజన జరిగినప్పటికీ క్రోమోజోమ్‌ల సంఖ్య స్థిరంగా ఉంటుంది. డి. విర్చోవ్
1. బి,డి,ఎ,సి 2. బి,ఎ,డి,సి
3. సి,డి,ఎ,బి 4. సి,డి,బి,ఎ

**14.శుక్రకణాల నాశినులు (స్పెర్మిసైడ్స్)ను ఎవరు ఉపయోగిస్తారు?**
1. పురుషులు 2. స్త్రీలు
3. పురుషులు, స్త్రీలు 4. వృద్ధులు

**15. ART ను విస్తరించుము.**
1. యాంటీ రివర్స్ వైరస్ థెరపీ
2. యాంటీ రివర్స్ వైరస్ టెక్నిక్
3. యాంటీ రెట్రోవైరల్ టెక్నిక్
4. యాంటీ రెట్రోవైరల్ థెరపీ




**16.క్రింది వాటిలో ఏ సాధనాలు గర్భనిరోధకంగాను మరియు లైంగిక అంటువ్యాధుల నివారకంగాను పనిచేస్తాయి?**
ఎ. కండోమ్ బి. కాపర్-టీ
సి. సి-లూప్ డి. దయాఫ్రం
1. ఎ,సి 2. ఎ,బి
3. బి,సి 4. ఎ,డి

**17. STD ను విస్తరించుము?**
1. సీజనల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజెస్ (Seasonally Transmited Diseases)
2. సీజనల్లీ టఫ్ డిసీజెస్ (Seasonally Tough Diseases)
3. సెక్స్యువల్లీ సివియర్ డిసీజెస్ (Sexually Severe Diseases)
4. సెక్స్యువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజెస్ (Sexually Transmitted Diseases)

**18.గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ జీవులు**
1. వైరస్ 2. బాక్టీరియా
3. శిలీంద్రాలు 4. ప్రోటోజోవా

**19.పిండకోశం కలిగి ఉండునది?**
1. 7 కేంద్రకాలు, 7 కణాలు
2. కేంద్రకాలు, 8 కణాలు
3. 8 కణాలు, 7 కేంద్రకాలు
4. 8 కేంద్రకాలు, 7 కణాలు

**20. ASHA ని విస్తరించుము?**
1. Accredited Social Health Activist
2. Accredited Social Healthy Activity
3. Accredited Social Hormone Activity
4. Accredited Society Health Activist

**21.పుష్పంలోని పిండకోశంలో ఉండే కణాలు?**
1. స్థూల సిద్ధబీజకణాలు
2. సూక్ష్మ సిద్ధబీజకణాలు
3. స్థూల, సూక్ష్మ సిద్ధబీజకణాలు
4. పురుషబీజ కణాలు

**22. నాభిరజ్జువును ఏర్పరిచేది?**
1. పరాయువు, ఉల్బపు ముడతలు
2. సొనసంచి, ఉల్బపు ముడతలు
3. పరాయువు, అళిందం ముడతలు
4. సొనసంచి, పరాయి ముడతలు

**23.ఎండోమెట్రియం అను పొర ఉండే చోటు?**
1. ఫెలోపియన్ నాళం 2. స్త్రీ బీజ కోశం
3. గర్భాశయం 4. యోని

**24.శుక్రకణాలు తాత్కాలికంగా నిల్వ ఉండే చోటు?**
1. స్ఖలన నాళం 2. శుక్రనాళిక
3. శుక్రోత్పాదక నాళిక 4. ఎపిడిడమిస్

**25.పిండకణాలు, తల్లికణాలు కలిసి ఏర్పరిచేవి?**
1. నాభిరజ్జువు 2. పరాయువు
3. అళిందము 4. జరాయువు

**26. స్ఖలననాళమును ఏర్పరిచేది?**
1. శుక్రనాళిక, శుక్ర గ్రాహిక
2. శుక్రనాళిక, శుక్రవాహిక
3. శుక్రవాహిక, శుక్రగ్రాహిక
4. శుక్రనాళిక, ఎపిడిడమిస్

**27 ట్యూబెక్టమీలో కత్తిరించే భాగం?**
1. అండకోశం 2. గర్భాశయం
3. అండవాహిక 4. అండగ్రాహిక

**28.ఈ గ్రంథుల స్రావం ప్రసేకపు గోడలలోని ఆమ్లత్వాన్ని తటస్థీకరించడానికి, శుక్రకణాలు తేలికగా జారీ అవడానికి అవసరమయ్యే నునుపు ద్రవాన్ని కలుగజేస్తాయి?**
1. శుక్రగ్రాహికలు
2. పౌరుషగ్రంథి
3. కౌపర్ గ్రంథులు
4. పౌరుషగ్రంథి, కాపర్ గ్రంథి

**29. వేసక్టమీలో కత్తిరించే భాగం?**
1. శుక్రనాళిక 2. ఎపిడిడమిస్
3. శుక్రగ్రాహిక 4. శుక్రవాహిక

**30. మొక్కల్లో ప్రథమ, ద్వితీయ ఫలదీకరణం వలన ఏర్పడేవి వరుసగా?**
1. అంకురచ్ఛదవ, సంయుక్తబీజం
2. విత్తనం, అంకుచ్ఛదం
3. సంయుక్తబీజం, అంకురచ్ఛదం
4. అండము, అంకురచ్ఛదం

**జవాబులు :**
1)4, 2)1, 3)4, 4)3, 5)4, 6)4, 7)4, 8)4, 9)1, 10)4, 11)2, 12)2, 13)4, 14)3, 15)3, 16)2, 17)4, 18)1, 19)4, 20)1, 21)1, 22)4, 23)3, 24)2, 25)1, 26)4, 27)3, 28)2, 29)3, 30)2



D.SaiSree Reddy
Content Writer

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల బుక్లెట్ ఆవిష్కరణ

స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలి - టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు తన కార్యాలయ భవనంలో బుక్లెట్లను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా సమావేశంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు మాట్లాడుతూ రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కావున పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఒంటిమిట్టకు వచ్చి బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామి వారి ఆశీస్సులను పొందాలన్నారు. ఏప్రిల్ 5వ తేదీన అంకురార్పణతో కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 9వ తేదీ హనుమంత వాహనం, 10వ తేదీ గడవాహనం, 11వ తేదీ సాయంత్రం 6:30 నుండి8:30 వరకు అఖిల జనవాహిని సమూహం నడుమ అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు ఆహ్వానించబడిన భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలు టిటిడి కల్పిస్తుందని ఇప్పటికేఒంటిమిట్టలోఅన్ని పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు టీటీడీ కల్పించే మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి జాప్యం గాని రాజి పడడం గానీ ఉండబోదన్నారు. 12వ తేదీ రథోత్సవము, 14వ తేదీ చక్ర తీర్థ స్నానము, 15వ తేదీ సాయంత్రం పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని కావున పలు ప్రాంతాలకు చెందిన భక్తులందరూ అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు పాల్గొని తనివి తీర తిలకించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, టిటిడి బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యత...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో సోమవారం పెద్దమండ్యం మండలం కార్యకర్తలతో తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు విశ్వనాథ్ రెడ్డి, ప్రసాద్ ఆధ్వర్యంలో కుటుంబ సాధికార సారథులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారినే కుటుంబ సాధికార సారథులుగా నియమించాలని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు వారు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల టీడీపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సాధికార సారథుల వ్యవస్థ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి 60 ఓటర్లకు ఇద్దరు చొప్పున కుటుంబసాధికారసారథులను నియమించాలన్నారు. రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులుగా ఉండాలన్నా ఖచ్చితంగా కుటుంబ సాధికార సారథులుగా ఉండాలన్నారు. నియోజ కవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పెద్దమండ్యం మండలకార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటి సంరక్షణ మరియు సుస్థిర నీటి నిర్వహణ గురించి అవగాహన పెంచడం కోసం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం 22-03-2025 నాడు సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రొఫెసర్లు పాల్గొని ప్రపంచవ్యాప్తంగా నీటి సంబంధిత సమస్యలు,వాటి పరిష్కారాలు మరియు నీటి వినియోగాన్ని సమర్ధవంతంగా ఎలా నిర్వహించాలో చర్చించుకున్నారు. ఈ సంవత్సరానికి సంబంధించి ప్రతి ఒక్కరికీ నీరు అనే థీమ్‌ను పరిగణనలోకి తీసుకొని వివిధ కార్యక్రమాలు మరియు ప్రసంగాలు నిర్వహించబడ్డాయని డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఎల్.తిమ్మయ్య తెలిపారు. నీటి వనరుల నిర్వహణ నిపుణులు నీటి కొరతను ఎదుర్కోవడానికి మరియు వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి అవగాహన కల్పించామని, విద్యార్థులు వర్ష జల సేకరణ, నీటి శుద్ధి, నీటి సంరక్షణ విధానాలు వంటి అంశాలపై పర్యావరణ అనుకూలమైన ప్రాక్టీసెస్ గురించిన ఈ కార్యక్రమం పాల్గొన్నారని, విద్యార్థులు ఆవిష్కరించిన వివిధ పోస్టర్లలో నీటి సంరక్షణ ఆవశ్యకతనునీటి వనరులపై అవగాహన కల్పించామని,సివిల్ హెచ్.ఓ.డి డా.ఎస్.రిహానా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. రమణా రెడ్డి,డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఎల్.తిమ్మయ్య,సివిల్ హెచ్.ఓ.డి డా.ఎస్.రీహనా,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే రైతులకు గిట్టుబాటు ధరలు...

టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏ.పీ.మార్క్ ఫెడ్ మరియు నా ఫెడ్ ఆధ్వర్యంలో రైతుల వద్ద నుండి కందులను ప్రభుత్వం కొనుగోలు కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రైతులు పండించిన కందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లోనే రైతులకు గిట్టుబాటు ధరలు వస్తున్నా యని ప్రభుత్వం కనీసం మద్దతు ధరపై కూటమి ప్రభుత్వంలో రైతులకు ప్రాధా న్యంగా పథకాలను అమలు చేస్తున్నారని వాటిని ఉపయోగించుకోవాలని తమ పంటలకు కూటమి ప్రభుత్వం గిట్టు బాటు ధరపై కంది కొనుగోలు మద్దతు ధర రూ.7500 క్వింటాకు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఏడి త్యాగరాజు మరియు రైతు సోదరులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు, ఫారం పాండ్ల పనులు వేగవంతం చేయండి

ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** ఉపాధి హామీలో భాగంగా జరిగే పనులలో ఉదాసీనత చూపితే క్షేత్రసహాయకులు ఇండ్లకు వెళ్లడం ఖాయమని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన ఏపీఓ అంజనప్ప తో కలిసి ఎఫ్.ఎలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉపాధి హామీలో నిర్దేశించిన ఇంకుడు గుంతలు, ఫారం పాండ్ల పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో క్షేత్ర సహాయకులు పర్యవేక్షణ లోపం లేకుండా ఎక్కడ అవినీతికి చోటు లేకుండాచూసుకోవాలనిభవిష్యత్తులో ఉన్నతాధికారుల తనిఖీల్లో వ్యత్యాసం లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సైతం ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారని క్షేత్ర సహాయకులు గుర్తెరిగి మసలుకోవాలన్నారు. ఈ సమీక్షలో టెక్నికల్ అసిస్టెంట్ శంకర, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఎడ్జ్ ఎఐ 2.0 అనే అంశంపై వర్క్‌షాప్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) సహకారంతో ఎడ్జ్ ఎఐ 2.0 : రియల్-టైమ్ ఇంటెలిజెంట్ ఎంటర్‌ప్రైజెస్‌ను స్థాపించడం మరియు అభివృద్ధి చేయడమనే అంశంపై సోమవారం ఒక ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఎడ్జ్ ఎఐ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యత రియల్-టైమ్ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్లలో దీని అనువర్తనాలపై విద్యార్థులు,అధ్యాపకులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్,ఎఐ ప్లాట్‌ఫామ్స్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పెతురు రాజ్ పాల్గొన్నారు. ఈ కార్యకమంలో పెతురు రాజ్ మాట్లాడుతూ ఎడ్జ్ ఎఐ పరిణామం, పారిశ్రామిక రంగంపై దీని ప్రభావం,అలాగే తదుపరితరం ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అభివృద్ధిలో దీనిపాత్ర గురించి వివరించారు. తక్కువ జాప్యంతో,అధిక సామర్థ్యంతో ఎడ్జ్ ఎఐ ద్వారా ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలు ఎంత వేగంగా మారుతున్నాయనే విషయాన్ని వివరించారు. విద్యార్థులు పారిశ్రామిక వ్యక్తులుగా అభివృద్ధి చెందాలని,అందుకు ఎలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామానాథన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

